

ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో.. మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విశాఖ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆరిలోవ భగత్ సింగ్ నగర్ లో ఎంఎ బేగం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు ఏ దేవుడమ్మ, బి పుష్పలత, షేక్ మస్తాన్ బి కె పద్మ, బి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మధురవాడ శివశక్తినగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జెండాను అన్నపూర్ణ ఆవిష్కరించారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ

10న తాసిల్దార్ కార్యాలయాల్లో వద్ద ధర్నాను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మల్కాపురం: మల్కాపురం గ్రామ మండలి లో ఇంటి స్థలం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం దరఖాస్తులు రాయడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వం అయ్యాయంలో ఒకటిన్నర సెంటు స్థలం మాత్రమే ఇచ్చి ఉన్నారు ఇల్లు నిర్మించుకోవడానికి స్థలము సరిపడనందున అప్పటి ప్రభుత్వం రూపాయలు 1,80,000 మాత్రమే ప్రకటించి నందున నిర్మాణము చేయలేక పోయారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎన్నికల సందర్భంగా పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలము ఇస్తామని చెప్పడం జరిగింది ఇంతవరకు ఏ ఏ ఇంటి స్థలము కూడా ఇవ్వలేదు కావున ఎన్డీఏ ప్రభుత్వం వారు తక్షణమే నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలము గ్రామాల్లో మూడు సెంట్లు స్థలము మరియు సొంతగా ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కేంద్ర రాష్ట్రాలను డిమాండ్ చేస్తున్నాము ఈనెల 10వ తేదీన పారిశ్రాం ప్రాంతంలో ఉన్న ములగాడ మండల కార్యాలయానికి లబ్ధిదారులందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు గుదాల రాంబాబు , భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ కామ్రేడ్ సూరిబాబు, కనకరాజు కామేశ్వరరావు సురేష్ తదితరులు పాల్గొన్నారు. 63వ వార్డు కాకరలోవ కూడలిలో కూడా అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇళ్ల పట్టాలు సొంతగా నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు స్కీం ఇవ్వాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న దరఖాస్తు చేసుకున్న వారందరూ 2025 మార్చి 10వ తేదీన ఉదయం 10 గంటలకు ములగాడ తహసీల్దార్ కార్యాలయానికి రావాలని సిపిఐ పార్టీ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు, గుదాల రాంబాబు పిలుపునిచ్చారు.

పారిశుద్ధ్య పనుల నిర్వహణను నిత్యం పర్యవేక్షించండి

జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో- విశాఖ పట్నం: నగర పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పారిశుధ్య పనుల నిర్వహణను నిత్యం పర్యవేక్షించాలని జీవీఎంసీ అధికారులను జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్, విశాఖ కలెక్టర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఆయన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు విశాఖ పర్యటనలో భాగంగా జోన్ 2 పరిధిలో జోడుగుళ్ళ పాలెం నుండి నుండి గీతం కాలేజీ ,ఋషికొండ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోడుగుళ్ళ పాలెం నుండి ఋషికొండ వెళ్లే మార్గంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, రోడ్లపై వ్యర్థాలు లేకుండా చూడాలని, రోడ్డుపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని, కేబుల్ వైర్ల కొరకు తీసిన గోతులను పూడ్చేందుకు కొంతకాలం పట్టినట్లయితే ఆ ప్రాంతంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, సెంటర్ మీడియన్ లలో ఒరిగిన గ్రిల్స్ నకు మరమ్మత్తులు చేపట్టి వాటిని సరిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగిసినందున కూడళ్ళ లో పలునాయకుల విగ్రహాలకు ఉన్న ముసుగులను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ హైలాండ్లలో , ప్రధాన జంక్షన్ లలో ఉన్న మొక్కలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, సెంటర్ మీడియన్ లలో ఎండిపోయిన మొక్కలను తొలగించి వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అలాగే మొక్కలను ఆకర్షణీయంగా ట్రిమ్మింగ్ చేయాలని డిడిహెచ్ దామోదర రావుకు ఆదేశించారు. నగర పరిశుభ్రత, సుందరీకరణ దృష్ట్యా పారిశుధ్య పనుల నిర్వహణలో నిరంతరం పర్యవేక్షించాలని, ఇంటింటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ, తరలింపు, తడి వ్యర్థాలనుండి ఎరువు తయారీ వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రత్యేక దృష్టిని సారించాలని తద్వారా బహిరంగ ప్రదేశాలు, రోడ్లు నిత్యం పరిశుభ్రత కలిగి ఉంటాయని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి కు కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ శివప్రసాద్ రాజు, 2,3,4 జోనల్ కమిషనర్లు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్‌కుమార్, డిడిహెచ్ ఎమ్.దామోదర రావు, పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు, ఏసిపి తిరుపతిరావు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

8న బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-సింహాచలం: మహిళా దినోత్సవం సందర్భంగా గోపాలపట్నం బెహరా ఆసుపత్రిలో మార్చి 8వ తేదిన మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ పై ఉచిత అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నామని బెహరా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. బెహరా రవితేజ తెలియజేసారు. బెహరా ఆసుపత్రి ఎండి మరియు కన్సల్టెంట్ గైనకాలజిస్టు డా. ప్రావీణ్య ఆద్వర్యంలో ఈ ఉచిత అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని కావున సంబంధిత మహిళలు సద్వినియోగపరచుకోగలరని వివరాలకు 7094529994, 7094529995 నంబర్లను సంప్రదించవచ్చని డా. రవితేజ విజ్ఞప్తి చేశారు.

మహిళలు మీరు మహారాణులు

విశాలాంధ్ర -గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ, 92వ వార్డు, జనతా కాలనీలో జనతా మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు అంతర్జాతీయ మహిళ వారోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా జనతా కాలనీలో వేడుకలు నిర్వ హించారు. కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంఘం గౌరవ అధ్యక్షులు నందవరపు సోములు ప్రసంగిస్తూ రెండు దశాబ్దాలకు పైగా జనతా మహిళా సేవా సంఘం జనతా కాలనీ అభివృద్ధికి ఎంతో కృషి చేసి సుమారు రెండు కోట్ల రూపాయలు విలువైన అభివృద్ధి పనులు ఈ కాలనీలో సాధించి వారి ప్రతిభను చాటుకున్నారని అన్నారు. అనంతరం కాలనీ పురోభివృద్ధికి విశేషసేవలను అందించిన బలివాడ రమాకుమారి. సింహ లక్ష్మీ లను జనతా మహిళా సేవా సంఘం సభ్యులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సమావేశంలో బొజ్జ వెంకటలక్ష్మి ,దాసరి శివలక్ష్మి, సత్యవతి, అరుణకుమారి. జ్యోతి ప్రద మొదలగు మహిళా మండలి నాయకులు వీరుచేసిన సేవలు పై ప్రసంగించారు. కార్యక్రమంలో జనతా మహిళా సేవా సంఘం సభ్యులు, డ్వాక్రా గ్రూపు లీడర్లు, కాలనీవాసులు మొదలగు వారు పాల్గొన్నారు.

సింహాద్రి నాధుని హుండీ ఆదాయం రూ 1.85 కోట్లు

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి స్వామివారి హుండీ ఆదాయం రూ. 1,85,22,270/- కోట్లు లభించిందని ఇంచార్జ్ కార్య నిర్వహణాధికారి కె.సుబ్బారావు తెలిపారు. స్వామివారికి భక్తులు ముడుపులు, మొక్కుబడులుగా బంగారం 000.086.500 మిల్లి గ్రాములు, వెండి 000.450.000 మిలి గ్రాములు. అదేవిదంగా విదేశీ భక్తులు యు ఎస్ ఎస్ 63 డాలర్లు, ఇంగ్లండ్ 35 డాలర్లు, సింగపూర్ 9 డాలర్లు, మలేషియా 26 రిన్గెట్స్, యుఏఈ 15 దీరామ్స్, ఖతర్ 10 రిన్గేట్స్ హుండీలో సమర్పించినట్లు ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపులో దేవస్థానం, అధికారులు, సిబ్బంది శ్రీహరి, శ్రీవారి సేవాసంస్థలు పాల్గొన్నాయి.

గీతంలో ఏర్పాట్లు సమీక్షించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-మధురవాడ : గురువారం ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రి పర్యటన నేపథ్యంలో గీతం యూనివర్సిటీలోని ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంద్ర ప్రసాద్ పరిశీలించి, సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గీతం యూనివర్సిటీకి రానున్నారు, దీనిపై అక్కడ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీ, గీతం అధ్యక్షులు యమ్. భరత్, దగ్గుపాటి వేంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

జీవో 21, 31 లను రద్దు చేయాలి

ఏఐటీయూసీ ధర్నా

విశాలాంధ్ర-విశాఖ : రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లు, మోటార్ కార్మికులు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేసింది. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద బుధవారం ఆటో డ్రైవర్లు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు బీ.సిహెచ్. మసేను మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే వాహన మిత్ర రూ.15వేలు ఇస్తామని, జీవోలు 21, 31లను సవరిస్తామని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు అమలు చేస్తామని, వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ అమలు చేస్తామని హామీ ఇచ్చి 9 నెలలు గడిచినా ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. ఖజానాలో డబ్బులు లేవని చెబుతున్న చంద్రబాబు.. ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి, రాష్ట్ర కార్యదర్శి షేక్ రెహమాన్ మాట్లాడుతూ పెరిగిన డీజిల్, పెట్రోలు సీఎన్జీ గ్యాస్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, ఊబర్, ఓల, రాపిడ్ లకు అనుమతి ఇచ్చి ఆటో కార్మికులకు ఆదాయం లేకుండా చేస్తున్నదని, దీన్ని ప్రతిఘటించాలని అన్నారు. రాడండి అని తెలియజేశారు. పోలీసులు, ఆర్టీవో అధికారులు పోటీపడి కేసులు పెట్టి వేలాది రూపాయలు జరిమానాలు విధిస్తున్నారని అన్నారు. ఆటో డ్రైవర్ రోజంతా కష్టపడినా పూట గడవడం లేదన్నారు. ఆటో మోటార్ కార్మికుల హక్కుల సాధనకు పోరాడాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఎస్ జె అచ్యుతరావు, జిల్లా ప్రెసిడెంట్ ఎం.మన్మథరావు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడాల రమణ, ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ కాసుబాబు, వడాల గోవిందు, సిహెచ్ సాయికుమార్, రాంబాబు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన మాస్టర్ ప్లాన్ కమిటీ టెక్నికల్ అడ్వైజర్ కమిటీ

విశాలాంధ్ర -సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి స్వామివారి దేవస్థానం మాస్టర్ ప్లాన్ కమిటీ టెక్నికల్ అడ్వైజర్ కొండల రావు బృందం అభివృద్ధి, ప్రసాద్ స్కీమ్‌పనులను పరిశీలించింది. కొండ పైన, కొండ దిగువ జరుగుతున్న పలు నిర్మాణాలను, కట్టడాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ కు గుణం గానే నిర్మాణాలు చేపడతామన్నారు. ఒకవేళ ప్లాన్ ప్రకారంగా ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన తరువాత వాటిని ఏమీచేయాలి అన్న విషయంపై ఉన్నతాధికారులు ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఈఓ. సుబ్బారావు, ఈఈ లు శ్రీనివాసరాజు, రాంబాబు, టూరిజం శాఖ ఈఈ రమణ, డిఈ లు, ఏఈ లు తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్ దారులు నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-పెదగంట్యాడ: పెదగంట్యాడ సిడబ్ల్యూసి లో ఆల్ పర్సనల్ రిటైర్డ్ పర్సనల్ సమావేశం కనితి అప్పలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య నాయకులు యూనియన్ నాయకులు డిఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈపీఎస్ 95 వెయ్యి నుంచి రూ. 3వేలు మినిమం పెన్షన్ల వస్తుంది. 30 నుండి 35 సంవత్సరాలు సర్వీస్ ఉన్నవారు చాలీచాలని పెన్షన్ తో ఇబ్బంది పడు తున్నారు. 4/11/2022 న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా ప్రవర్తిస్తుంది. మినిమం పెన్షన్ 9000 ఇవ్వాలని దానికి అనుగుణంగా డీఏ ఇవ్వాలని భార్యాభర్తలకు మెడికల్ సదుపాయం కల్పించాలని రైస్ కార్డు ఇవ్వాలని స్టీల్ ప్లాంట్ లో మెడికల్ పాత పద్ధతి భార్య భర్త 2600 కొనసాగించాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు కే దీనమందు మాట్లాడుతూ తేదీ 18/3/2025 పిఎఫ్ ఆఫీసు ఎన్ఏడి దగ్గర ఉదయం ఎనిమిది గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుందని కార్యక్రమంలో పెన్షన్‌దారులంతా జయప్రద చేయ వలసిందిగా కోరుచున్నాం. ఈ కార్యక్రమం లో నమ్మి అప్పలనా యుడు కాకినాడ పెంటరావు శేశెట్టి అప్పారావు నడుపూరు వెంకట్రావు ఎన్వి రమణ ఎన్ అప్పలనాయుడు కాకినాడ సింహాసనం చిన్న ద్వారపూడి వెంకటరావు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: ఈ నెల 5, 6వ తేదీల్లో జిల్లాలో జరగబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. 5వ తేదీ రాత్రికి ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నగరానికి చేరుకుంటారని, మరుసటి రోజు 6న గీతం వర్సిటీలో జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని కావున సంబంధిత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలు సెక్యూరిటీ పరమైన అంశాల్లో పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీసీపీ అజిత, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, డిప్యూటీ కలెక్టర్ సత్తిబాబు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్...

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 5వ తేదీ అనగా బుధవారం రాత్రి 9.30 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి 11.45కి విశాఖపట్టణం అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా నగరంలోని ఎన్టీఆర్ భవన్ కు చేరుకొని రాత్రికి అక్కడే బస చేస్తారు. 6వ తేదీ గురువారం ఉదయం 10.15 గంటలకు ఎన్టీఆర్ భవన్ వద్ద బయలుదేరి గీతం యూనివర్శిటీకి 10.30కి చేరుకుంటారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు అక్కడ జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతారు. అనంతరం అక్కడ నుంచి నేరుగా విశాఖపట్టణం విమానాశ్రయం చేరుకుంటారు. తర్వాత ఢిల్లీ వెళతారు.

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పర్యటన ఇలా...

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం రాత్రి 8.30 గంటలకు వాయు మార్గం ద్వారా విశాఖపట్టణం విమానాశ్రయం చేరుకుంటారు. రాత్రికి స్థానిక నోవోటెల్ హోటళ్లో బస చేస్తారు. గురువారం ఉదయం గీతం యూనివర్శిటీలో జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత బడ్జెట్ అంశాలపై నోవాటెల్ హోటళ్లో మధ్యాహ్నం నిర్వహించే సదస్సులో కీలకమైన అధికారులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ అవుతారు.

యువత డిగ్రీతో పాటు నైపుణ్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

నాస్కామ్ కెరీర్ ఫెయిర్‌లో ఎంపీ శ్రీభరత్

విశాలాంధ్ర-మధురవాడ: నైపుణ్యాలు లేకపోతే చేతిలో డిగ్రీ పట్టా ఉన్నా గౌరవ ప్రధమైన ఉద్యోగాలు సాధించడం ప్రస్తుత రోజులలో యువతకు అవరోధంగా మారుతుందని గీతం అధ్యక్షుడు విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి మరియు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థలతో కలిసి నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వ హిస్తున్న కెరీర్ ఫెయిర్‌ను ఆయన బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. దేశంలోని ఇంజనీరింగ్ కళాశాలల నుంచి ఏటా లక్షలాది మంది యువత బయటకు వస్తున్న వారిలో సరైన నైపుణ్యాలు లేక నిరుద్యో గులుగా మిగులుతున్నారని పేర్కొన్నారు. కెరీర్ ఫెయిర్‌ల ద్వారా యువత తాము ఏవిధమైన నైపుణ్యాలను పెంచుకోవాలో గ్రహించాలని తద్వారా తమను తాము మెరుగు పరచుకుని విజయం సాధించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఉపాది కోసం యువత ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వలస వెళ్ళకుండా స్థానికంగా ఉద్యోగాలు లభించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. జిల్లా కలక్టర్ ఎమ్.ఎన్. హరేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ తరహా కెరీర్ ఫెయిర్ నిర్వహణ ఆంధ్రప్రదేశ్‌లో ఇదే ప్రధమం అని పేర్కొన్నారు. ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఏయూ వీసీ ప్రొఫెసర్ జి.పి.రాజశేఖర్ మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకునే అంశాలతో పాటు సీనియర్ విద్యార్థుల మార్గదర్శకం, పరిశ్రమల అవసరాలను గుర్తించడం కీలకం అన్నారు. గీతం వీసీ డాక్టర్ ఎరోలా డిసౌజా గీతం విశ్వవిద్యా లయం ప్రగతిని వివరించారు. నాస్కామ్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఉప్‌మిత్ సింగ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నైపుణ్యాలను యువతలో పెంచడానికి తీసుకుంటున్న చర్యలు వివరించారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ఎమ్.గంగా ధరరావు, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్ తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కెరీర్ ఫెయిర్ లో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి 33,682 మంది యువత తమ పేర్లను నమోదు చేయిం చుకున్నారు. యువత పెద్దఎత్తున గీతం ప్రాంగణానికి తరలి వచ్చారు. దాదాపు 50 కంపెనీలలో ఇంటర్వ్యూల నిర్వహణకు గీతంలోని వివిధ విభాగాలలో ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ సహాయ కేంద్రాలను, రిజిస్ట్రేషన్ డస్కులను ఏర్పాటు చేశారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీస్ : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా. www.hindujahousingfinanace.com
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధనలు 9(5), మరియు 9(1) కింద రుణగ్రహీతకు స్థిర ఆస్తి అమ్మకపు నోటీసు
తేదీ: 05-03-2025
1. శ్రీ పచ్చిగోళ్ల వెంకట నూకరాజు, తండ్రి పెద మాణిక్యం (రుణగ్రహీత) 2. శ్రీమతి పచ్చిగోళ్ల సుశీల భర్త శ్రీ పచ్చిగోళ్ల వెంకట నూకరాజు (సహ-రుణగ్రహీత), అర్/ఓ. డి.నం.1-1, చిన్నదొడ్డిగల్లు, నలికపల్లె, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ -531081.
విషయం: సర్ఫేసీ చట్టం, 2002 కింద హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ ద్వారా హామీగా పెట్టిన ఆస్తి విక్రయం
రిఫరెన్స్: రుణ ఖాతా నం. No.AP/RAJ/THRD/A000000153
డియర్ మేడమ్(లు)/ సర్(లు),
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సెక్యూరిటైజేషన్ చట్టం చదివేది) కింద రూపొందించబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల యొక్క రూల్ 2(ఎ) ప్రకారం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015, తమిళనాడు, ఇండియా వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు 54-20-10/1ఎ, ప్లాట్ నెం: 43, 3వ అంతస్తు, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ, పిన్- 520 008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న ఎం/ఎస్. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై సెక్యూర్డ్ క్రెడిటార్‌గా పేర్కొనేది) అధీకృత అధికారిగా నేను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 యొక్క నియమాలు 8(5) మరియు 9(1) ప్రకారం మీకు ఈ నోటీసును జారీ చేదమైనది. అదే క్రింది విధంగా ఉంది:- 1.సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేసీ చట్టం) మరియు దాని కింద రూపొందించబడిన నిబంధనల కింద సంక్రమించిన ...
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

TATA
టాటా క్యాపిటల్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: టవర్-ఎ, 11వ అంతస్తు, పెనిసుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013, ఇండియా.
CIN No. U65990MH1991 PLC060670
అనుబంధం-4
(రూల్-8(1))
స్వాధీనతా ప్రకటన

ఎన్ఎస్‌టిఎల్ లో వైభవంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ స్థానిక ఎన్ఎస్‌టిఎల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు 2025 ఘనంగా జరిగాయి. ముందుగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.ఆర్.డి.ఓ మాజీ అధ్యక్షులు డాక్టర్. అవినాష్ చందర్, ఎన్.ఎస్.టి.ఎల్ డైరెక్టర్ అబ్రహం వర్గీస్ లు సర్.సి.వి.రామన్ చిత్ర పఠానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. పిదప కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి, డైరెక్టర్ మాట్లాడుతూ వికాసిత్ భారత్ వివిధ శాస్త్ర రంగాలలోని ప్రముఖ భారతీయ శాస్త్రవేత్తలను ఆయన ఉదాహరణగా చూపించారు. సైన్స్ & ఇన్నోవేషన్‌లో భారతదేశాన్ని ప్రపంచ నాయకుడిగా మార్చడానికి యువత స్థిరమైన ప్రయత్నాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. జాతీయ సైన్స్ దినోత్సవం 2025 అనే అంశంపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగం ఇచ్చారు. భారతీయ సంప్రదాయంలో సైన్స్ స్ఫూర్తిని వివరించారు. ఆయన చారక, సుశ్రుత, వరాహ మిహిర, ఆర్యభట్ట మొదలైన ప్రాచీన భారతీయ శాస్త్రవేత్తలను , ప్రస్తుత తరం శాస్త్రవేత్తలను మరియు పురాతన కాలం నుండి సైన్స్ & టెక్నాలజీ అభివృద్ధిలో భారతదేశం యొక్క సామర్థ్యాన్ని సూచించే వారి విలువైన సహకారాలను గుర్తు చేసుకున్నారు. గ్యాన్‌కోష్" అనేది సముద్ర వాహనాల యొక్క అన్ని హైడ్రోడైనమిక్ మోడల్ పరీక్ష డేటా యొక్క జ్ఞాన భాండాగారం అవుతుందన్నారు. ఈ డేటాబేస్‌ను ఈ సంస్థ స్టార్టప్ ట్రైడ్ఏఐతో కలిసి అభివృద్ధి చేసింది. జాతీయ సైన్స్ దినోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా, ఎన్.ఎస్.టి.ఎల్ 07 పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీని నిర్వహించింది. నరవలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎన్.ఎస్.టి.ఎల్ కాంప్లెక్స్‌లోని రామనాథ్ సెకండరీ స్కూల్ విద్యార్థులు వరుసగా మొదటి, రెండవ బహుమతులు గెలుచుకున్నారు. ముఖ్య అతిథి, డైరెక్టర్ విద్యార్థులకు బహుమతుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు శాస్త్రవేత్తలు, అధికారులు, సంస్థ సివిల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు, వర్క్స్ కమిటీ , సిబ్బంది ఈ వేడుకలో పాల్గొన్నారు.

రామ జోగిపేట 2 అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీ ఈ డే కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల తల్లిదండ్రులకు ప్రతినెల నిర్వహించే అవగాహన కార్యక్రమ%శీ% లో భాగంగా బుధవారం ఉదయం మహరాణీ పేట ఏం వీడి స్కూల్లో ఉన్న ఆర్జేపేట 2 అంగన్వాడి కేంద్రం విశాఖపట్నం అర్బన్ సిడిపివోలు రమణకుమారి, శ్రీలత ఆధ్వర్యంలో సూపర్వైజర్ బి కుమారి సారధ్యంలో ఈసీసీ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. 02 - 05 సంవత్సరాల పిల్లలకు తల్లిదండ్రుల సమక్షంలో పౌష్టికాహారం అందించడంతోపాటు వారి వయసుకు తగ్గట్టు బరువు, ఎత్తు ల పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రతి నెల పిల్లలు యొక్క బరువు ఎత్తు పై తల్లిదండ్రులు పరిశీలన చేస్తూ అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు యన్ భవానీ, పార్వతి ,సంధ్య, శాంతి, అరుణకుమారి, మంజు, అనిత, భాగ్యలక్ష్మి, సత్యవతి , నజ్మ, బి భవానీ, దుర్గ తదితర ఆయాలు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పద్మనాభం: మహేంద్ర హాస్పిటల్ విజయనగరం జిల్లా వారి సహకారంతో పద్మనాభం గ్రామీణ వైద్యుల సేవా సంఘం అధ్యక్షులు రాలి అప్పారావు మండలంలోని ఆర్ ఎమ్ పి వైద్యులకు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విజయనగరం మహేంద్ర హాస్పిటల్ అధినేత డాక్టర్ మహేంద్రగిరి,డాక్టర్ జయశంకర్ కృష్ణ పాల్గొని పద్మనాభం మండలం గ్రామీణ వైద్యులకు గ్యాస్ట్రిక్ వ్యాధులు, మరియు క్యాన్సర్ వ్యాధులు, స్త్రీల వ్యాధులు,కడుపునొప్పి, చిన్నప్రేగు ఒరుపు,గ్యాస్ట్రిక్ వ్యాధుల గురించి చక్కటి వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు కల్పించారు.ఈ అవగాహన సదస్సులో విజయనగరం జిల్లా అధ్యక్షులు గెద్ద చిరంజీవి మరియు మహేంద్ర హాస్పిటల్ ఏవో దాసరి నాయుడు,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామీణ వైద్యులందరూ పాల్గొన్నారు.

భవన నిర్మాణాల్లో ఎల్టీపీల పాత్ర కీలకం

ఏపీఎంటీపీటీఓఏ రాష్ట్ర అధ్యక్షుడు కె. వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-విశాఖ: పురపాలక శాఖ కొత్తగా జారీ చేసిన జీవోల అమలులో లైసెన్స్ డ్ టెక్నికల్ పర్సన్ (ఎల్టీపీ), నిర్మాణదారుల పాత్ర కీలకమని ఏపీ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎంటీపీటీఓఏ) రాష్ట్ర అధ్యక్షుడు కే వెంకటేశ్వరరావు, జీవీఎంసీ డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాసులు పేర్కొన్నారు. పురపాలక శాఖ ఇటీవల జారీ చేసిన జీవోలు 3, 4, 5, 20లపై వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్లో డీటీసీపీ అధికారులు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త జీవోల్లో ఎల్టీపీలు, నిర్మాణదారులపై ప్రభుత్వం ఎక్కువ బాధ్యత పెట్టిందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వారే బాధ్యత వహించవలసి ఉంటుందని చెప్పారు. అందువల్ల భవన నిర్మాణాలు, లే అవుట్ల అభివృద్ధి నిబంధనలను పాటించాలని కోరారు. కొత్త జీవోల్లో కొన్ని వెసులుబాట్లు కల్పించారని తెలిపారు. లేఔట్లకు 21 రోజుల్లో అనుమతి ఇవ్వాలని నిర్దేశించినట్లు చెప్పారు. యుటిలిటీస్ బ్లాక్ ఎమినిటీస్ బ్లాక్ లకు నిర్దిష్టమైన నిబంధనలు పెట్టారని తెలిపారు. 40 అడుగుల రహదారులు 5 ఎకరాల లోపు లే అవుట్లలో ఒకటి, 5 ఎకరాలు దాటితే రెండు ఉండాలని చెప్పారు. జాతీయ రహదారి, రాష్ట్ర హైవేలకు ఆనుకుని ఉన్న లేఅవుట్ల విషయంలో సంబంధిత అధికారుల నుంచి ఎన్ఓసీ తెచ్చుకోవాలన్నారు. లేఅవుట్లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. నదులకు సమీపంలో అభివృద్ధి చేసే లేఔట్ల విషయంలో బఫర్ జోన్ 100 నుంచి 50 మీటర్లకు తగ్గించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎమ్ఆర్డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, పీఓ మౌనిక, డీటీసీపీ ఆర్డీ పి. నాయుడు, పీసీపీఐఆర్ పిఓ చైతన్య, డిటిసిపిఓ నాయుడు, డిటిసిపి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

పాత పెందుర్తి జెడ్పి హైస్కూల్లో న్యాయ అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పెందుర్తి : పాత పెందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు యం. కిరణ్మయి అధ్యక్షతన న్యాయ అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సివిల్ జడ్జి వెంకట శేషమ్మ, సిడిపిఓ నీలవేణి, డాక్టర్. ఖాలేష్ బేగం, కె.వి. లక్ష్మి, ఎస్సై దేముడునాయుడు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్. దీపిక, అప్పలరాజు, మమత, సువేఖ బాలల సంరక్షణ విభాగం ఏఎస్ఎం మహిళా పోలీస్, అంగన్ వాడి సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు సి.హెచ్. జగదీష్, శ్రీనువాసు, మాధూరి కిరణ్ కుమార్, అనురాధ, ప్రకాష్, జాలమ్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు పోక్సో చట్టంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 సంవత్సలు లోపు బాలబాలికల్ని

శారీరకంగా, మానసికంగా హింసకు గురి చేసేవాళ్లపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. పిల్లల్ని చిన్న తనం నుంచి మంచి మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులుపై ఉంటుందని తెలిపారు. తల్లితండ్రులు పిల్లల చదువు, క్రతల్లితండ్రుల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో పిల్లలు, తల్లితండ్రులు, స్కూల్ కమిటీ సభ్యులు గణేష్ (ఛైర్మన్) తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ లేదా ప్రాధాన్యత కలిగిన పోస్టు ఇవ్వాలి

తెలుగు శక్తి అధ్యక్షుడు బి. వి. రామ్ విజ్ఞప్తి

విశాలాంధ్ర-విశాఖ సిటీ: గత 11 ఏళ్లుగా తెలుగుదేశం సభ్యుడుగా ఉంటూ తాను చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేశానని, తనకు ఎమ్మెల్సీ లేదా ఇతర ప్రార్ధన్యత కలిగిన పోస్టు ఇవ్వాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి. వి. రామ్ మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. బుధవారం విజెఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి ఇదే విషయం గురించి చెప్పడం జరిగిందన్నారు. సీఎం సానుకూలంగా స్పందించరన్నారు. ఎన్నడూ టిడిపి అని చెప్పుకోకుండా తెలుగు శక్తి అధ్యక్షుడుగానే గత వైసీపీ ప్రభుత్వం పై పోరాటం చేశానని చెప్పారు. శారదా పీఠానికి 15 ఎకరాల విలువైన భూమిని కేటాయిస్తే దాన్ని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలాగా తెలుగు శక్తి కీలకమైన పోరాటం చేసిందని, రాజధాని అమరావతికి మద్దతుగా మొదటినుంచి తెలుగు శక్తి పోరాటం చేసిందన్నారు. పార్టీలు మారకుండా తెలుగుదేశం పార్టీ పట్ల విధేయతతో పని చేశానని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే మా నాన్న బి.వి.రామారావు ఆశయం కోసం కృషి చేస్తున్నానని, ఈ సందర్భంగా ప్రస్తావించారు. చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతికి, మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేసి జాతీయ స్థాయిలో గళం విప్పానని తెలిపారు. తెలుగు దేశం పార్టీ, చంద్రబాబు నాయుడు అభ్యున్నతికి వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. పాలూరు శేషమాంబ మాట్లాడుతూ.. మొదటి నుంచి తెలుగు దేశంతో రామ్ ప్రయాణం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎన్ని సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్నా రామ్ కు తగిన గుర్తింపు లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. మనం అడగ కుండానే ప్రతిభను గుర్తించి పట్టం కట్టాలని.. ఇదే క్రమంలో ఎమ్మెల్సీ గా పోటీ చేసే అవకాశం కల్పించాలన్నారు. హ్యూమన్ రైట్స్ సభ్యుడు నాయుడు మాట్లాడుతూ.. ప్రజలు పోస్ట్ కార్డు ఉద్యమం చేయాలన్నారు. రామ్ కు ఎమ్మెల్సీ కోసం సీబీన్, లోకేష్ కు పోస్ట్ కార్డ్స్ పోస్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కళింగ కోమటి అధ్యక్షులు కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. ప్రాణాలకు లెక్క చేయకుండా రామ్ పోరాటం చేసిన రామ్ కు ఎమ్మెల్సీ లేదా ధీటైన పదవి ఇవ్వాలన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన పులి చిన పెంటయ్య రెడ్డి

సత్కరించిన 75వ వార్డు కార్పొరేటర్ దంపతులు

విశాలాంధ్ర- పెదగంట్యాడ : ఇటీవల విశాఖ ఉక్కు కర్మాగారం నుండి తన ఉద్యోగం నుండి విరమణ తీసుకున్న నెల్లి ముక్కు వాస్తవ్యులు తమ కుటుంబ సభ్యులు అయిన శ్రీ పులి చిన పెంటయ్య రెడ్డి గారి దంపతులను ఈ రోజు 75వ వార్డు కార్పొరేటర్ దంపతులు పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి గారు వారి కార్యాలయంలో శాలువా కప్పి సత్కరించాడు జరిగింది.ఈ సందర్భములో వారు మాట్లాడుతూ వారి శేష జీవితం ఆనందముగా ,ఆరోగ్యవంతంగా ఉండాలని అభిలాష వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పిట్ట కుంచారావు, స్వామి, పులి సీతా మహాలక్ష్మి, పులి చందు పాల్గొన్నారు.

సాహిత్యం తోనే సమాజ పురోగతి

సమతా సాహితీ సభలో వక్తలు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : సాహిత్యం తోనే సమాజ పురోగతి సాధ్యపడుతుందని, ఎల్లలు లేవని సమతా సాహితీ సభలో వక్తలు అన్నారు. పౌర గ్రంథాలయంలో సమతా సాహితీ సంస్థ ఆవిష్కరణ సభ డాక్టర్ మాటూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ సభ్యులు ఆచార్య కెయస్.చలం మాట్లాడుతూ నేడు సమాజం రెండు పార్శ్వాలు గా చలామణి అవుతూ వస్తున్నాయని ,ఒకటి వర్ణ సమాజం, రెండు వర్గ సమాజం. ఈ సమాజాలు అన్నారు. సాహిత్యాన్ని కూడా వర్ణ , వర్గ సావహిత్యంగానో లేదా సంప్రదాయ సాహిత్యం గా చెలామణి లో వుందన్నారు . డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పుడు కొత్తగా అస్తిత్వవాదాన్ని తెరలపైకి తెచ్చారని ,అస్తిత్వం వాదాలపేరుతో సాహిత్యాన్ని ముక్కలు ముక్కలుగా గా చేసి వివక్ష కు బలి చేసిన సాహిత్య చరిత్ర మనది అన్నారు . అస్తిత్వానికి సాహిత్యానికి ఉన్న సంబంధం నాగరిక మనుగడ లోనికి వచ్చిన నాటి నుండి ఉందన్నారు. సాహిత్యమే ఒక అస్తిత్వమై మానవ మనుగడలోనికి వచ్చిందని చెప్పారు.అందుకే అక్షరం సామాజికం అంటాం. కానీ అక్షరం స్వార్థం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాహితీ వేత్త ఆచార్య డి.వి సూర్యారావు, ఏయు తెలుగు శాఖాధిపతి ఆచార్య డా. జర్రా అప్పారావు, సిక్కోలు బుక్ ట్రస్ట్ ప్రతినిధి దుప్పల రవి కుమార్ , డా. కె. రాజమాణిక్యం , దళిత సాహితీ పీఠండా. వెలమల సిమ్మన్న , విశాఖ రచయితల సంఘం అడపా రామకృష్ణ , సహృదయ సాహితి శేఖరమంత్రి ప్రభాకర్ కవి మేడా మస్తాన్ రెడ్డి, రచయిత బి వి అప్పారావు, కవి బండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ..

కరాటే లో ఆనందపురం విద్యార్థులు ప్రతిభ

పలు విభాగాల్లో పథకాలు...

విశాలాంధ్ర-ఆనందపురం : కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. అందులో భాగంగా విశాఖ జిల్లా పీఎం పాలెం కమ్యూనిటీ హాల్ లో నిర్వహిస్తున్న ఓపెనింగ్ ఆంధ్ర ప్రదేశ్ కరాటే అకాడమీ లో ఆనందపురం మండలానికి చెందిన విద్యార్థులు ఇటీవలే జి వి ఎం సి కమ్యూనిటీ హాలు , పి ఎం పాలెం నందు జరిగిన ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ లో విన్నర్స్ షాటోకాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ జరిగిన పోటీల్లో విద్యార్థులు 8 స్వర్ణ పతకాలు సాధించారు. అందులో భాగంగా కాటా, కుమటిలో బోర లక్ష్మణ రెడ్డి(కొత్తూరు) డబుల్ స్వర్ణ పతకం, యశస్విని (గారి పేట)డబుల్ స్వర్ణ పతకం. యష్మిత(ఆనందపురం) స్వర్ణ పతకం,కాంస్య పతకం నిహాల్ (ఆనందపురం) స్వర్ణ పతకం, కృష్ణ చైతన్య (వెల్లంకి)స్వర్ణ పతకం, కాంస్య పతకం, కుషెందర్ (కొత్తవలస) రజత పతకం,కాంస్య పతకం. జస్వంత్(వెల్లంకి) రజత పతకం, జీవన్(కొత్తవలస) స్వర్ణ పతకం,కాంస్య పతకం, షణ్ముఖ(వెల్లంకి) కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా కోచ్ శరత్ బాబు ను ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా పినగాడి చౌడేశ్వరి స్వామి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-పెందుర్తి : పెందుర్తి మండలం పినగాడి గ్రామంలో గల శ్రీ ఉమా రామలింగేశ్వర (చోడేశ్వర) శివాలయం 17వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివారికి పంచ అమృతాలతో అభిషేకం చేసి, అనంతరం కళ్యాణం జరిపించారు. ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. టిడిపి సీనియర్ నాయకుడు బైలపూడి హరగోపాల్ తో పాటు గ్రామ ప్రముఖులు బైలపూడి ఉమామహేశ్వరరావు, కొరుపోలు సింహాద్రి అప్పడు, బైలపూడి నరసింహమూర్తి, రొంగలిగణేష్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయ ప్రాంగణం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

దూదేకుల సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

విశాలాంధ్ర-పెందుర్తి : ఏపీలో ఎక్కువ సంఖ్యలో ఉన్న మైనారిటీ వర్గానికి చెందిన దూదేకుల సామాజిక వర్గీయులకు ఒక ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నూర్ భాషా దూదేకుల సంఘం నాయకుడు షేక్ షఫీ ఉల్లా ఎన్డీఏ నాయకులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం పెందుర్తిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఈ మేరకు దూదేకుల సామాజిక వర్గీయులకు స్పష్టమైన హామీ ఇచ్చారని, ఇపుడు ఆ హామీని నెరవేర్చాలని సఫీ కోరారు. రాష్ట్రంలో ఖాళీ అయిన 5 ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకదాన్ని దూదేకుల కులస్తులకు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తరతరాలుగా రాజకీయ పార్టీలు దూదేకుల సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని ఆవేదన వెలిబుచ్చారు. ..